# నైపుణ్యాభివృద్ధిపై ఓరియెంటేషన్ డ్రైవ్



కార్యక్రమంలో నిర్వాహకులు, విద్యార్థులు

కూకట్‌పల్లి, న్యూస్‌టుడే: జేఎన్‌టీయూ సెంటర్ ఆఫ్ ఎక్స్‌లెన్స్, ఐబీఎం, నాస్కామ్ ఫౌండేషన్ సంయుక్త ఆధ్వర్యంలో శుక్రవారం వర్సిటీలో ఓరియెంటేషన్ డ్రైవ్ నిర్వహించారు. సైబర్ సెక్యూరిటీ, కృత్రిమ మేధ(ఏఐ), క్లౌడ్ టెక్నాలజీలో సర్టిఫికేషన్ కోర్సుల ఆవశ్యకతను విద్యార్థులను వివరించారు. వాటితో కలిగే ప్రయోజనాలపై అవగాహన కల్పించారు. సెంటర్ ఆఫ్ ఎక్స్‌లెన్స్ డైరెక్టర్ డాక్టర్ ఆర్.శ్రీదేవి, ఆయా సంస్థల ప్రతినిధులు మీర్ అహ్మద్, సాజిద్, ఇల్మా ఆరిఫ్స్, అహ్మద్ తదితరులు పాల్గొన్నారు.

---

**నవభూమి**

# సర్టిఫికేషన్లతోనే మెరుగైన ఉపాధి

- జేఎన్టీయూహెచ్‌లో ఐబీఎం స్కిల్స్‌బిల్డ్ ఓరియంటేషన్ డ్రైవ్
- సైబర్ సెక్యూరిటీ, ఏఐ, క్లౌడ్ టెక్నాలజీలపై విద్యార్థులకు అవగాహన
- సర్టిఫికేషన్ కోర్సులను సద్వినియోగం చేసుకోవాలన్న డైరెక్టర్ శ్రీదేవి





**కూకట్‌పల్లి, నవభూమి ప్రతినిధి, ఫిబ్రవరి 27:** మారుతున్న సాంకేతికతకు అనుగుణంగా విద్యార్థులు నూతన నైపుణ్యాలు నేర్చుకుని, పరిశ్రమల గుర్తింపు పొందిన సర్టిఫికేషన్లు సాధిస్తేనే మెరుగైన ఉపాధి అవకాశాలు లభిస్తాయని జేఎన్టీయూహెచ్ డీఈఐఎస్, సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ ఇన్ సైబర్ సెక్యూరిటీ డైరెక్టర్ డాక్టర్ శ్రీదేవి స్పష్టం చేశారు. వర్సిటీలోని సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్-సైబర్ సెక్యూరిటీ ప్రాంగణంలో శుక్రవారం ఐబీఎం, నాస్కామ్ ఫౌండేషన్, రోబోకలామ్ టెక్నాలజీస్ సంయుక్త ఆధ్వర్యంలో 'ఐబీఎం స్కిల్స్‌బిల్డ్ ఓరియంటేషన్ డ్రైవ్'ను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి డాక్టర్ శ్రీదేవి అధ్యక్షత వహించి మాట్లాడారు. సైబర్ సెక్యూరిటీ, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ), క్లౌడ్ టెక్నాలజీస్ వంటి విభాగాల్లో ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు ఉన్న సర్టిఫికేషన్ల ఆవశ్యకతను డాక్టర్ శ్రీదేవి వివరించారు. విద్యార్థులు ఐబీఎం స్కిల్స్‌బిల్డ్ ద్వారా గరిష్ట సంఖ్యలో సర్టిఫికేషన్లు పూర్తి చేసి ఉపాధి అవకాశాలను మెరుగుపరుచుకోవాలని సూచించారు. పరిశ్రమలు, విద్యాసంస్థల భాగస్వామ్యంతో యువతకు సాధికారత కల్పించి, డిజిటల్ నైపుణ్యాల అంతరాన్ని తగ్గించేందుకు నాస్కామ్ చేస్తున్న కృషిని నాస్కామ్ ఫౌండేషన్ ఎగ్జిక్యూటివ్ ఇల్మా ఆరిఫ్ వెల్లడించారు. రోబోకలామ్ వ్యవస్థాపకుడు, డైరెక్టర్ మహమ్మద్ సాజిద్ మాట్లాడుతూ.. ఐబీఎం ప్లాట్‌ఫామ్ ద్వారా లభించే ఆచరణాత్మక అనుభవం, ప్రయోజనాలను విద్యార్థులకు వివరించారు.

**సాంకేతిక మార్పులపై దిశానిర్దేశం..**

ఐబీఎం, హెచ్‌పీ తదితర సంస్థల్లో పనిచేసిన నిపుణుడు మీర్ అహ్మద్ మాట్లాడుతూ.. సైబర్ సెక్యూరిటీ, ఏఐ, క్లౌడ్ టెక్నాలజీలలో వస్తున్న తాజా మార్పులు, ఉద్భవిస్తున్న ధోరణులపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. అభివృద్ధి చెందుతున్న డిజిటల్ రంగంలో నిరంతర నైపుణ్యాభివృద్ధి, వృత్తిపరమైన సంసిద్ధత, నైతిక విలువల ప్రాముఖ్యతను డాక్టర్ లయాక్ అహ్మద్ వివరించారు. ఈ ఓరియంటేషన్ కార్యక్రమంలో సుమారు 150 మంది విద్యార్థులు ఎంతో ఆసక్తిగా పాల్గొన్నారు.



---

**ABN ఆంధ్రజ్యోతి**

# స్కిల్స్ బిల్డ్ సర్టిఫికేషన్‌తో ఉపాధి అవకాశాలు

- జేఎన్‌టీయూ ఎంటర్‌ప్రెన్యూర్‌షిప్ అండ్ ఇన్నోవేషన్ డైరెక్టర్ శ్రీదేవి



నాస్కామ్ ఫౌండేషన్ ఎగ్జిక్యూటివ్‌కు జ్ఞాపికను అందిస్తున్న డైరెక్టర్ శ్రీదేవి

హైదరాబాద్ సిటీ, ఫిబ్రవరి 27 (ఆంధ్రజ్యోతి): స్కిల్‌బిల్డ్ సర్టిఫికేషన్స్‌తో ఉపాధి అవకాశాలు మెరుగవుతాయని జేఎన్‌టీయూలోని ఎంటర్‌ప్రెన్యూర్‌షిప్, ఇన్నోవేషన్ విభాగం డైరెక్టర్ శ్రీదేవి అన్నారు. సైబర్ సెక్యూరిటీ, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, క్లౌడ్ టెక్నాలజీస్‌పై జేఎన్‌టీయూలో ఐబీఎం-నాస్కామ్ ఫౌండేషన్ నిర్వహించిన ఓరియెంటేషన్ ప్రోగ్రామ్‌కు ఆమె అధ్యక్షత వహించారు. ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు పొందిన సర్టిఫికేషన్‌లతో ఇండస్ట్రీ అవసరాలకు అనుగుణంగా విద్యార్థులను సన్నద్ధం చేయాలనే లక్ష్యంతో ఐబీఎం-నాస్కామ్ ఫౌండేషన్, రోబోకలామ్ టెక్నాలజీస్ ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నాయన్నారు. ఏఐ అండ్ క్లౌడ్ టెక్నాలజీస్‌లో ఉద్భవిస్తున్న ధోరణులపై ఐబీఎంలో పనిచేసిన మీర్ అహ్మద్ ప్రసంగించారు. స్కిల్స్‌బిల్డ్ ప్లాట్‌ఫామ్ ద్వారా లభించే నిర్మాణాత్మక అభ్యాస మార్గాలు, ఆచరణాత్మక అనుభవం.. వంటి ప్రయోజనాలను రోబోకలామ్ వ్యవస్థాపక డైరెక్టర్ సాజిద్ వివరించారు. నాస్కామ్ ఫౌండేషన్ నుంచి హాజరైన ఇల్మా ఆరిఫ్ మాట్లాడుతూ, డిజిటల్ నైపుణ్యాల అంతరాన్ని తగ్గించడానికి, పరిశ్రమలు, విద్యాసంస్థల భాగస్వామ్యాల ద్వారా యువతకు సాధికారత కల్పించడానికి నాస్కామ్ కృషిచేస్తున్నదని చెప్పారు. కార్యక్రమంలో వివిధ విభాగాల ఆచార్యులు, విద్యార్థులు పాల్గొన్నారు.